విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

సోమవారం 21 జులై 2025 8 పేజీలు

అమరావతి అభివృద్ధి తర్వాతే

రెండో విడత భూసమీకరణ చేపట్టండి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర - అమరావతి : పేదలకు అండ ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ 16వ మహాసభ నియోజవర్గ పరిధిలోని అమరావతిలో పట్నంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీపీఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ, రాష్ట్ర కార్యదర్శి సభ్యుల జంగాల అజయ్ కుమార్ సీపీఐ జండా ఆవిష్కరించారు. అనంతరం ఈ మహాసభకు సభాధ్యక్షులుగా కారంపూడి చెన్నకేశవ వ్యవహరించగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పుట్టుక, దాని ప్రాధాన్యత, విశిష్టత, బాధ్యతల గురించి వివరించారు. కమ్యూనిస్టులకు కంచుకోట పెదకూరపాడు అని కొనియాడారు. స్వతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలోనే గొప్ప ఆదరణ పొందిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. గుంటూరు విజయవాడ నగరాల మధ్య అమరావతి రాజధాని ఉండాలని సీపీఐ కోరిందని గుర్తు చేశారు. అమరావతి రాజధాని కోసం సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలనతో రాజధాని అభివృద్ధి కుంటుపడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానిని అభివృద్ధి చేసిన తర్వాత రెండో విడత భూ సమీకరణకు వెళ్లాలని సూచించారు. అగ్రిగోల్డ్ పోరాటాలు గురించి వివరించారు, ముఖ్యంగా 1952లో పెదకూరపాడు గ్రామానికి చెందిన దర్శి లక్ష్మయ్య ఎమ్మెల్యేగా కొనసాగారని దర్శి లక్ష్మితో పాటు వారి అనుచరులు అంబటి హనుమంతరావు, దర్శి పాన కాలరావు ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. ఈనాటి కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని, పెట్టుబడిదారులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గాంధీని చంపిన గాడ్సేకు ఉత్తరప్రదేశ్లో మిగతా 2 లో ...

స్మార్ట్ మీటర్‌లు బిగించడం అంటే

ప్రతి ఇంట్లో అదానీని కూర్చోబెట్టడమే

◆ సీపీఐ రాష్ట్రసమితి నాయకులు సయ్యద్ అప్సర

విశాలాంధ్ర - గన్నవరం : స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రతి ఇంట్లో ఆదానీని కూర్చోబెట్టడమేనని సీపీఐ రాష్ట్ర నాయకులు సయ్యద్ అప్సర అన్నారు. ఆదివారం గన్నవరం ఎన్ జి ఓ హోమ్‌లో మిత్ర పక్షాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల పై మండల స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ అప్సర పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలను రద్దుచేసి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు వాగ్దానం చేశారని, అధికారంలోకి వచ్చాక నాలుగు సార్లు వివిధ రూపంలో విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. విద్యుత్ చార్జీల వలన 16 వేల కోట్లు భారం మోపుతున్నారు. అదాని చెప్పినట్లు మోడీ, మోడీ చెప్పినట్లు చంద్రబాబు జగన్ అమలుపరుస్తున్నారని ప్రతిపక్షం అధికార పక్షం రెండు పార్టీలు మోడీకి దాసోహం చేస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ అంటే రీఛార్జి రూపంలో అధిక శాతం విద్యుత్ ఛార్జీలు పెరిగి ప్రజలకు మోయలేని భారం మోపుతున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల ద్వారా ఉద్యమాలు నడిపించాలని ఆ ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలు వెనుక తిరుగుతాయని అన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ విద్యుత్ ప్రజలకు నిత్యవసర వస్తువుగా మారిందని అన్నారు. దీనిని అలుసుగా చేసుకుని ప్రభుత్వాలు బారాలు మోపుతున్నాయని విమర్శించారు. రెండు రూపాయలు విద్యుత్తు వస్తే ఐదు రూపాయలు తో కార్పొరేటర్ తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయని, దీనివల్ల అనేకమందికి డబ్బు రూపంలో చేతులు మారాయని విమర్శించారు. ప్రపంచంలో ఏవస్తువుకు చార్జీలు పెరగని విద్యుత్తుపై అదనపు భారం పడుతునాయని. వివిధ రూపంలో సర్ చార్జీలు ట్రూ ఆఫ్ చార్జీల పేరున ప్రజలపై విద్యుత్ ఛార్జీలు మోపుతున్నారని మిగతా 2 లో ...

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే గుర్రపుడెక్క సమస్య - 2లో

భయాన్ని జయిస్తే విజయం తథ్యం - 5లో

పోరాట యోధుడు సీఆర్ మోహన్ - 6లో

ఆటోకార్మికుల సమస్యలపై సీపీఐ పోరు - 8లో

రూ.కోట్లాది ఆర్టీసీ ఆస్తులు లులు పరం

కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా దోచిపెడుతున్న కూటమి ప్రభుత్వం

ఆర్టీసీ ఆస్తుల విక్రయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

ప్రభుత్వంపై మండిపడ్డ సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

గవర్నర్‌పేట డిపో వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపిన సీపీఐ

విశాలాంధ్ర - విజయవాడ : నగరం నడిబోడున ఉన్న గవర్నర్‌పేట ఆర్టీసీ డిపోకు చెందిన కోట్లాది రూపాయిలు విలువగల భూమిని కారు చౌకగా బడా కార్పొరేట్ సంస్థ లులుకు అప్పనంగా అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గతంలో ప్రధానమైన ప్రజా రవాణా వ్యవస్థగా పేరొంది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న గవర్నర్‌పేట, విద్యాధరపురం ఆర్టీసీ డిపోలకు చెందిన ఆస్తులను కార్పొరేట్‌శక్తులకు విక్రయించడాన్ని తిరస్కరించాలని పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో పాత ఆర్టీసీ డిపో (గవర్నర్‌పేట డిపో) వద్ద ఆది వారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఆస్తులను లులుకు విక్రయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విక్రయించేందుకు ఇప్పటికే ఎస్ఐపిబి ఆమోదం తెలిపిందని, దీంతో ఏపీఐఐసీ ఆర్టీసీ యాజమాన్యానికి కొంత కాలంగా లేఖలు రాసే ప్రక్రియ కొనసాగుతోం దన్నారు. ఈ అంశాన్ని 24వ తేదీన జరగునున్న మంత్రిమండలిలో ప్రవేశపెట్టి ఆమోదానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకో నుందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉండే ప్రజల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కారు చౌకగా కార్పొరేట్‌శక్తులకు -మిగతా 2 లో ...

కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు చేరుకోవాలి

విశాలాంధ్ర - విజయవాడ : వ్యాపారం, వాణిజ్యం, కళలు వంటి అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన విజయవాడలో నిరుపేద విద్యా ర్థులు బాగా చదువుకొని, ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆకాంక్షించారు. ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ఆధ్వ ర్యంలో ఆదివారం మొగల్రాజపురం అమ్మ కళ్యాణ మండపంలో పేద కుటుంబాల విద్యార్థులకు ఉప కార వేతనాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా క్రమంతప్పకుండా చిన్నారులకు ఉపకారవేతనాలు అమ్మ అసో సియేషన్ అందించడం ఎందరికో స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ ఏడాది 408 మందికి రూ. 16.50 లక్షలు ఉపకారవేతనాలతో పాటు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పేదరి కం లేని సమాజ నిర్మాణం కోసం గౌరవ ముఖ్య మంత్రి పీ4 విధానాన్ని తీసుకొచ్చారని, దాదాపు 300 బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా -మిగతా 2 లో ...

రెండోవిడత

(1పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గుడి కట్టడం ఏమిటని ప్రశ్నించారు. మతోన్మాద దాడులను తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మతోన్మాద దాడులు పెరిగాయన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఈనాటి కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తుందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పెదకూరపాడు నియోజవర్గ సిపిఐ నూతన కౌన్సిల్గా సభ్యులుగా 41మందితో కమిటీ సభ్యులుగా 11 మందిని, పెదకూరపాడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శిగా మునగోటి శ్రీనివాస రావును ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం నియోజవర్గ అభివృద్ధికి తీర్మానాలు ప్రవేశపెట్టి మహాసభలు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు రాంబాబు, షేక్ హుస్సేన్, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఖైరాపట్నం రామకృష్ణ, నియోజవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

అదానీని కూర్చోబెట్టడమే

(1పేజీ తరువాయి)

అన్నారు కరెంట్ చార్జీలు పెరగటం వల్ల ప్రతి వస్తువు తయారీకి అదనపు భారం పడి వస్తువు ధరలు పెరుగుతాయని అన్నారు. అది పేద ప్రజలపై పెనుభారంగా మారుతుందన్నారు.స్మార్ట్ మీటర్ల పై ప్రజా ఉద్యమముగా ప్రజలకు అవగాహన కల్పిస్తే ప్రజలు తిరుగుబాటు వల్ల స్మార్ట్ మీటర్లు పై ప్రభుత్వాలు దిగి వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో గన్నవరం సీపీఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, సిపిఎం గన్నవరం కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు విశ్రాంతి అధ్యాపకులు గన్నే వెంకట్రావు బుద్ధవరం గ్రామ సర్పంచ్ బడుగు బాలమ్మ లాయర్ అనుమోలు వెంకటేశ్వరరావు రైతు నాయకులు గొంది శోభన చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులు లులు పరం

(1పేజీ తరువాయి)

ప్రభుత్వమే అప్పగించడాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెట్టుబడులు పేరుతో ఇలాంటి బడా సంస్థలు రాకతో చిరు, సామాన్య వ్యాపారులు జీవన వ్యవస్థ పూర్తి దెబ్బతినే ప్రమాదం ఉందని, ఇప్పటికే రిలయన్స్, డీ మార్టు, మెట్రో లాంటి అంతర్జాతీయ సంస్థలు రావడంలో అతలాకుతలంతో చిరువ్యా పారులు రోడ్డున పడ్డారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపుగా 13నెలలు గడు స్తున్న మీరు సంపాదించి పెట్టిన సంపద సృష్టి ఎక్క డని నిలదీశారు. ప్రజా ఆస్తులు అమ్మి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడంతో ప్రజల జీవన విధానం అస్తవ్యస్థంగా మారుతాయని అన్నారు. ప్రజల ఆస్తులు అమ్మి ప్రైవేట్‌వ్యక్తులకు కారుచౌకగా అప్పగించడాన్ని సరైనది కాదని హితవు పలికారు. ఈ విధానాన్ని గతంలో సీపీఐతో పాటు వ్యతిరేకించి, అధికారం చేపట్టాక కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడం తీసుకుంటున్న పలు నిర్ణయాన్ని తక్షణమే పసంహరించుకోవాలని కోరారు. లులు సంస్థతో చేసుకుంటున్న ఒప్పందంపై చంద్రబాబు చేస్తున్న నిర్వాహకాన్ని అడ్డుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించుకునేందుకు రాబోయే రోజుల్లో ప్రజలందరిని కలుపుకుని సీపీఐ ఉద్యమాన్ని చేపడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్టీ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు మాట్లాడుతూ విలువైన ప్రజల ఆస్తులను కారుచౌకగా లులు సంస్థకు ప్రభుత్వం అప్పగించ డం నిర్ణయం సరికాదన్నారు. రాష్ట్రాల్లో ఇప్పటికే లులు సంస్థ మాల్స్ ఏర్పాటుతో చిరువ్యాపారులు బతుకులు అస్తవ్యస్థంగా ఉన్నాయని, రోడ్డునపడి జీవనోపాధి కోల్పోయారని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వ ఆస్తులను అప్పగిం చడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేస్తోందని తెలిపారు. లులు సంస్థకు ఆర్టీసీ ఆస్తులను అప్పగిస్తే తీవ్ర పరి ణామాలు ఉంటాయని పోరాటాన్ని మరింత ఉధృతం చేసి ప్రజల ఆస్తులను కాపాడుకుం టామని స్పష్టం చేశారు. ఈ నిరసనలో నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కేవి భాస్కరరావు, కొట్టు రమణరావు, మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, అప్పురు బోతు రాము, సంగుల పేర య్య, కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు, పార్టీ నాయకులు సూరిబాబు, లింగబత్తుల శివ కుమార్, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదర్ల దుర్గాంబ. ఎన్ఎఫ్ఐడబ్ల్యు నగర అధ్య క్షురాలు ఓర్సు భారతి, మాజీ కార్పొరేటర్ రమణ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు గోవింద రాజులు, కంచర్ల భార్గవ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు యం సాయికుమార్, ప్రజానాట్య మండలి నాయకులు ఎస్‌కె నజీర్ తదితర నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

శిఖరాలు చేరుకోవాలి

(1పేజీ తరువాయి)

వ్యవహరించి, ఆ కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు అమ్మ అసోసియేషన్ ముందు కురావడం అభినందనీయమన్నారు. మాదక ద్రవ్యాలు మనిషి జీవితాలను, చిన్నా భిన్నం చేస్తాయని, విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మనిషి ఆరోగ్యానికీ ప్రమాదం ఉంటుందని కలెక్టర్ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 సాకారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసి యేషన్ అధ్య క్షులు గారపాటి సతీష్‌బాబు, ఉపాధ్యక్షులు గోను గుంట వెంకట సుబ్బారావు, దోనేపూడి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.దుర్గామల్లి కార్జునరావు, కార్యవర్గ సభ్యులు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, జిల్లా రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ డా.వెలగాజోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

మరింత సమాజ సేవ చేయాలి

విశాలాంధ్ర - (వన్‌టౌన్): ఎన్టీఆర్ జిల్లా వాకర్స్ కేబినెట్ మూడవ సమావేశం డాక్టర్ వై ఎస్ బాబు ప్లాజా లో డాక్టర్ ఎక్కటి సుధాకర్ అధ్య క్షతన లో నిర్వహించారు, ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వాకర్స్ అధ్యక్షురాలు ఏం ప్రభావతి హాజరయ్యారు. సభకు అధ్యక్షురాలుగా జిల్లా గవర్నర్ విజయ లక్ష్మీ వ్యవహరించారు, తొలుత వాకర్స్ వ్యవస్థాపక అధ్య క్షుడు స్వర్గీయ సుంకరి ఆళ్వార్ దాస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళుఅర్పించారు, క్లబ్ అధ్యక్షు లను ఘనంగా సత్కరించారు. వాకర్స్ సీనియర్ నాయకులు, క్లబ్ అధ్యక్షులు, సభ్యులు, డిప్యూటీ గవర్నర్లు పాల్గొన్నారు,జిల్లా కార్యదర్శి డాక్టర్ పి పుష్పలత,కోశాధికారి టీ వి బాలాజీ,డాక్టర్ ఎక్కటి సుధాకర్ బాబు, ఎక్కటి దుర్గా పావని, కొండాయ గుంట రాము పాల్గొన్నారు,

కూచిపూడి సీపీఐ కార్యాలయంలో "రేపే" ప్రజాసంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర - కూచిపూడి : కూచిపూడి-పెదపూడి సెంటర్లోని కాంచన రావు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో ఈనెల 22వతారీకు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రజాసంఘాల ఐక్యవేదిక నిర్వహిస్తున్నట్లు వామపక్ష నేతలు ప్రకటించారు."విద్యుత్ ద్వారాలు తగ్గించాలి-స్మార్ట్ మీటర్ల బిగింపు నిలుపుదల చేయాలి"పై మొవ్వ మండల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని దీనిలో ప్రజాసంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి విద్యుత్ వినియోగదారులు అన్ని రంగాల వర్తక వాణిజ్య వ్యాపారస్తులు కార్మిక కర్షక వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రకటించారు.

స్వరాల వెన్నెల వాన సినీ గీతాలాపన

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం, సువర్ణమణి రిథమ్స్ సమర్పణలో శుక్రవారం సాయంత్రం కౌతా పూర్ణానంద కళావేదికపై ఇది తీయని వెన్నెల రేయి పేరిట జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలపై సినీ స్వరాల వెన్నెలను వర్షింప చేస్తూ జరిగింది. గాయనీ గాయకులుగా మల్లీశ్వరి, ఎస్.కె రంజాని, డేవిడ్ రాజు, ఆదిరాల జయప్రభ, మారేపల్లి జోషిలు పలు చిత్రాలలో ఇత్యాది పాటలను సంగీత సాహిత్యాల మాధుర్యంతో పాడి వినిపించారు. వ్యాఖ్యాతగా కె అశోక్ ఆనంద్ వ్యవహరించగా బి వీరభద్రరావు నేతృత్వం వహించారు. బి వెంకటపతి, జ్ఞాన కిషోర్, శ్రీనివాసరావు, జోసఫ్, కారుమంచి రాజు, సయ్యద్ యాకూబ్ లు నిర్వహించగా పర్యవేక్షణ రాయరాజు చేశారు. గౌరవ, ఆత్మీయ అతిథులుగా పరుచూరి విజయలక్ష్మి, ప్రసూన రామన్, యు వి రత్నం తదితరులు ముఖ్య అతిథిగా బొబ్బిళ్ళపాటి సాయి విచ్చేసి సంగీత సాహిత్యాల వికాసానికి దృశ్యమాధ్యమైన చిత్ర గీతాల ఆలాపన ఎంతో అవసరమని అంటూ కళాకారులను, సంస్థ సభ్యులను శ్లాఘిస్తూ ప్రసంగించారు.

రైతులకు వడ్డీ రాయితీని తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర-విజయవాడ: వ్యవసాయ సాగు కోసం సహకార బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు 4 శాతం రాయితీని తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం ఉపాధ్యక్షుడు మల్నీడి యల్లమందరావు ఆదివారం విడు దల చేసిన ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బ్యాం కులు పంట రుణాలు 7శాతం వడ్డీపై రైతులకు ఇవ్వడం జరు గుతోందని తెలిపారు. సకాలంలో రెన్యూవల్ చేసుకునే రైతు లకు కేంద్రం 3శాతం, రాష్ట్ర ప్రభుత్వం 4శాతం వడ్డీ రాయితీ చెల్లిస్తుందని తెలియజేశారు. 2024-25 సీజన్‌కు పంట రుణాలపై కేంద్రం చెల్లించవలసిన 3శాతం వడ్డీ రాయితీని బ్యాంకు ఖాతా లకుజమయిందని చెప్పారు.

CHANGE OF NAME

I, KOPPADI VEERA BHAVANI W/O KOPPADI SYAM KUMAR, Resident Address 8-23, Near Krishna Temple, Matlam, Kruthivennu Mandal, Krishna Dist. A.P. 521324. I Have Changed My Name From BASWANI VEERA PERANTALU (Old Name) To KOPPADI VEERA BHAVANI (New Name). Henceafter All My Documents And Correspondence Will Be Continue With My New Name KOPPADI VEERA BHAVANI.

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే గుర్రపుడెక్క సమస్య

- తొలగింపునకు కేటాయించిన రూ.27.29 లక్షలు నిధులు ఎక్కడ
- యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలిగించి, రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలి
- రాష్ట్ర రైతు సంఘం నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర - ఘంటశాల : రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఈ గుర్రపుడెక్క సమస్య ఏర్పాడిందనీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ ఆదివారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలల్లో గుర్రపుడెక్కకు, తూటకాడ, బొక్కన కాడ, గుర్రపుడెక్క పిచికారి చేయాల్సిన పనుల చేయక పోవటమే ఈ నిర్లక్ష్యానికి కారణమనీ ఆయన అన్నారు. ఈ నామమాత్రపు వర్షానికే నారుమడులు, నాట్లు వేసిన చేలల్లో ఇలా 3 అడుగులు చుక్కతెల్లుడుతో ముంపుకు గురికావటం ఎంతో బాధాకరమనీ ఆయన ఆవేదన చెందారు. మాజేరు, పొలుగులగండి, దాలిపర్రు, బిరుదుగడ్డ, దేవరకోట, నేతగానిపల్లే, కొడాలి గ్రామాల వద్ద ప్రతి వంతెన వద్ద మిషన్ పెట్టి ఈ గుర్రపుడెక్కను తొలిగించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాట్లు వేసిన ప్రతి రైతు సుమారు. రూ.15వేల వరకు నష్టపోయారన్నారు. యుద్ధప్రాతిపదికన ప్రతి వంతెన వద్ద పెద్దమిషన్లు పెట్టి గుర్రపుడెక్కా, బొక్కన కాడ, తూటుకాడ త్వరిత గతిన తొలిగిం చాలన్నారు. ఈ గుర్రపుడెక్కా, తూటకాడ, తొలగింపునకు కేటాయింయిన నిధులు గుత్తేదారుడు ఏమిచేశాడనీ, అ నిధులు నీటిపాలేనా అని మండిపడ్డారు. రైతు సమస్యలు తీర్చ టంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందనీ ఆరోపిం చారు. ముందు రైతు సమస్యలు తొలగించి క్రింద పొలాల సాగుకు నీరు అందేలా పటిష్ఠ చర్యలు తీసు కోవాలన్నారు.. వీరితో పాటు రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రామారావు (రాము), అవని గడ్డ నియోజక వర్గ అధ్యక్షులు రత్నగిరిరావు, రైతులు నక్కా శ్రీనివాసరావు, గోగినేని రత్తయ్య,బోలెంనాగరాజు రైతులు పాల్గొన్నారు.

అద్దాడ ప్రసాద్, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి : రాష్ట్ర ప్రభుత్వం గుర్రపుడెక్క తొలగింపుకు కేటాయించిన రూ. 27.29 లక్షలు నిధులు నీటిమూటనేనా అసలు ఆ నిదులు ఏమయ్యాయన్నారు. కనీసం లక్ష రూపాయలు ఖర్చు చేసిన ఈ సమస్య రైతులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది కాదనీ, ఈ నిధులు కార్యకర్తల జేబుల్లోకి వెళ్ళాయంటూ మండిపడ్డారు. రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రకటన

నా క్లయింటు కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గన్నవరం వాస్తవ్యులు అయిన గుర్రాల అప్పారావుగారి కుమారుడు గుర్రాల దుర్గారావు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు పాస్‌పోర్టు నెం.యన్. 7844714ను కలిగియున్నారు. సదరు పాస్‌పోర్టును ది:05.07.2025న గాంధీ బొమ్మ సెంటరు నుంచి గన్నవరం జిరాక్స్ నిమిత్తం వచ్చుచుండగా సదరు పాస్‌పోర్టు జారిపోయినది. సదరు పాస్‌పోర్టు దొరికిన యెడల ఈ దిగువ అడ్రసుకు అందచేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

గన్నవరం, ది:20.07.2025. సి.హెచ్. అంజయ్య నోటరీ/న్యాయవాది, గన్నవరం, సెల్: 8985670762, 9642970765.

మానవ మేధో వికాసానికి రచనలు అవసరం

- ప్రణామం కవి సమ్మేళనంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర - విజయవాడ: మేధో వికాసం మానవ ఉనికికి అంతిమ లక్ష్యం కావాలన్న డా. బీఆర్ అంబేద్కర్ సూక్తి భావి తరానికి వెలుగుబాట అని, మంచి ఆలోచనలకు సలక్షణంగా అక్షర రూప మివ్వడం ఓ కళ అయితే నేటి తరంలో ఆ రచనా శక్తి, ఆసక్తి తగ్గుతోందనివిద్యార్థి దశ నుంచే సృజ నాత్మక రచనా నైపుణ్యాలను పెంచేందుకు సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నగరంలోని బందరురోడ్డులో గల డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో ఆదివారం మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో 'ప్రణామం' కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు, రచయితలకున్నశక్తి అసామాన్యమైనదని, వారి కలం నుంచి జాలువారిన అక్షర శక్తి ముందు తూటా శక్తి కూడా నిలవలేదని పేర్కొన్నారు. అర్థవంతమైన రచనలు సమాజ దిశను దశను మార్చుతాయని, సమాజంలో ఎన్నో విప్లవా త్మక మార్పులకు కలం, గళమే కారణమని అన్నారు. నేటి తరం లో రచనా నైపుణ్యాలను పెంపొం దించే దుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళిక ప్రకా రం కృషిచేస్తుందని, ఇందుకు సంబంధించి ప్రత్యేక పోటీలు నిర్వహించి, ప్రోత్సా హించనున్నట్లు వెల్లడిం చారు. అనంతరం చొప్పా రాఘవేంద్రశేఖర్ పర్యవేక్ష ణలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన 80 మంది కవులు తెలుగు భాష, ప్రపంచశాంతి, పర్యావ రణం, దేశభక్తి, సామా జిక చైతన్యం అంశాలపై కవి తాగానం చేశారు. డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కవులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం లో సుప్రసిద్ధ కవులు శ్రీరామకవచం సాగర్, డా. ఎం.ప్రభాకర్, వ్యాఖ్యాన శిరోమణి వేముల హజరత్తయ్య గుప్తా, సీనియర్ జర్నలిస్ట్ ఘంటా విజయకుమార్, మల్లెతీగ కలిమిశ్రీ, బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ డా. ఎస్ దుర్గాకుమార్ పాల్గొన్నారు.

మధుమేహ వైద్యనిపుణులు శ్రీకాంత్‌కు పీహెచ్‌డీ

విశాలాంధ్ర - చల్ల పల్లి : చల్లపల్లి మండలం నిమ్మగడ్డ గ్రామానికి చెం దిన ప్రముఖ మధుమేహ వైద్యనిపుణులు డాక్టర్ మెడెపూడి శ్రీకాంత్ ఆ చార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో పిహె చ్‌డి పూర్తి చేశారు. మధుమేహ దృష్టిలో పాలపై విస్తృత పరి శోధనకు పిహెచ్‌డి డాక్టరేట్ అందుకోనున్నారు. ఈమేరకు విశ్వ విద్యాలయం నుంచి పిహెచ్‌డి డిగ్రీ అవా ర్డు ప్రదానం జరిగింది. చల్లపల్లి మండలంలోని చిన్న గ్రామం నిమ్మగడ్డలో వ్యవసాయ కుటుంబంలో రాజేంద్రప్రసాద్- లక్ష్మీ కుమారి దంపతులకు జన్మిం చిన శ్రీకాంత్ ప్రముఖ మధుమేహ వైద్యునిగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు సాధించారు. వైద్యునిగా ప్రజలకు సేవలం దిస్తూ శాస్త్రీయ పరిశో ధనలో పిహెచ్‌డీ డాక్టరేట్ (బయోకె మిస్ట్రీ) సాధించి స్వగ్రా మానికి గర్వకారణంగా నిలిచారు. దీర్ఘకా లిక టైపు 2 మధుమేహ రోగులలో డయాబెటిక్ రెటినోపతికి సంబంధిం చిన బాహ్య, అంతర్గత ప్రమాద కార కాలు, జన్యు వ్యత్యాసాల మూ ల్యాంకనముపై పరి శోధన చేశారు. విశ్వ విద్యా లయం రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డా.సుబ్బారావుపర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు.

జనసేనలోకి 50 మంది చేరిక

విశాలాంధ్ర - గుడివాడ : పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి, పార్టీ కార్యకర్తలకు ఇస్తున్న భరోసాను చూసి పట్టణానికి చెందిన 50 మంది జనసేన పార్టీలో చేరి నట్టు ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ సమక్షంలో గుడివాడ పట్టణానికి చెం దిన లోయ రాజా ఆధ్వర్యంలో ముత్యాల అశోక్, వడ్డాది సుబ్రహ్మణ్యం, షేక్ హుస్సేన్, బొజ్జగాని కోటేశ్వరరావు లతో పాటు సుమారు 50 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమూచిత స్థానం కల్పిస్తా మన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి సాయిన రాజేష్, సభ్యులు సుంక ర వెంకట్, షేక్ మీరాషరీఫ్, దుర్గారావు, వై.శ్రీనివాస రావు, నరసయ్య, సాయికృష్ణ, పరచూరి రాజేష్, మర్రపు పూర్ణ, కళ్యాణి, భవాని, శిరీష, పద్మ, నాగరాణి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లుకు సీఐ కౌన్సిలింగ్

విశాలాంధ్ర - గుడివాడ : అనుకోని కొన్ని సంఘటనల వల్ల, దురుసుగా ప్రవ ర్తించి, చేడు వ్యసనా లకు అలవాటు పడి జీవితాన్ని నశనం చేసుకోవద్దని ఇప్పటికైన మంచి జీవితం గడపి రౌడీ షీటర్ అనే పదాన్ని తొలగుంచుకోవాలని 1టౌన్ సి.ఐ శ్రీనివాస్ చూచించారు. ఆదివారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సిఐ శ్రీనివాస్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గంగాధర్‌రావు ఆదేశాల మేరకు గుడివాడ సబ్-డివి జినల్ పోలీసు ఆఫీసర్ ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో గుడి వాడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లను కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఏపీ మెడికల్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ : ఏపీ మెడికల్ యూనియన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్(ప్రభుత్వ గుర్తింపు సంఘము) ఏఐటీ యూసీ అనుబంధం. ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అన్ని పోస్టులకు సింగిల్ నామి నేషన్ వచ్చాయని ఎన్నికల అధికారి కే. శేషయ్య తెలియ జేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ డి.ఎం.ప్రసాద్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) జిల్లా అధ్య క్షుడు వై.శ్రీనివాసరావు (ల్యాబ్ టెక్నీషి యన్), జిల్లా కార్యదర్శి పి.నాగరాజు(ల్యాబ్ టెక్నీ షియన్ (గ్రేడ్-1) జిల్లా కోశాధికారి కే.రత్నా కరరావు (రేడియో గ్రాఫర్ వైస్ ప్రెసిడెంట్) ఏ.నిర్మల రత్నకుమారి హెడ్ నర్స్, విజయ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్, ఆర్ మల్లయ్య ఎలక్ట్రీషియన్, ఎం సుధాకర్ బాబు రేడియోగ్రా ఫర్, డాక్టర్ జి ప్రవీణ్ కుమార్ జూని యర్ సైం టిఫిక్ ఆఫీసర్, డిప్యూటీ సెక్రెటరీ టి సాంబయ్య ల్యాబ్ టెక్నీషియన్, జాయింట్ సెక్రెటరీలు సురేష్ దేవరకొండ ల్యాబ్ టెక్నీషియన్, సిహెచ్ ఫణి కుమార్ ల్యాబ్ టెక్నీషి యన్‌లను 12 కమిటీతో 3 సంవత్సరాల కాలపరిమితి ఉం టుందని తెలియజేశారు. తదుపరి జిల్లా సర్వ సభ్య సమావేశం సిద్ధార్థ మెడికల్ కాలేజ్‌లో జగన్మోహన్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి సత్య నారాయణ, ఎ.గిరి బాబు హాజరై ఉద్యోగుల సమస్యలపై చర్చించి సమస్యల పరి ష్కారం కోసం కొత్త కార్యవర్గానికి అభినందనలు తెలియజేసి సూచించారు. ఈ సందర్భంగా12 పిఆర్సీ కమిటీ వేసి 36% ఐ. ఆర్ చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమ లు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేత నం అమలు చేయాలని, పదోన్నతులు లేని క్యాట గిరి ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పిం చాలని సిపిఎస్ ఉద్యోగులకు 14 శాతం ప్రభు త్వ వాటా చెల్లించాలని ఐఏఎస్ అధికారులకు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించకపోవడం అన్యాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయ అధికారిగా ఏ రాధా పాల్గొని విజయవంతం చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఊరచెరువు నాశిరకం పనులతో అవస్థలు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పట్టణ నడిబొడ్డున ఉన్న ఊర చెరువు అభివృద్ధి పనులలో రాజమార్గం ద్వారా రెడ్ కార్పెట్ పరచి మున్సిపల్ అధికారులు ప్రజల సొమ్మును కాంట్రాక్టర్‌కు దోచి పెడుతున్నారని సీపీఐ పట్టణ కార్యదర్శి, న్యాయ వాది జూనెబోయిన శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ మధ్యలో ఉన్న ఊర చెరువు సుమారు 304 ఎకరాల ఆయకట్టు సాగు అగుతు న్నదని, చెరువులో నీటి నిల్వ వలన పట్టణ భూగర్భ జలాలు సామర్థ్యం సైతం పెరుగుతుందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టణ ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ఊర చెరువు అభివృద్ధిలో భాగం గా చెరువు చుట్టూ ఉన్న గట్టును పటిష్ట పరచటం, గోడ, లైటింగ్, చెట్లు పెంచడం,కల్వర్టు ల నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. దీంట్లో భాగంగా జగ్గయ్యపేట పురపాలక సంఘం వారు సంబంగి శ్రీనివాసరావు అనే కాంట్రాక్టర్‌కు టెండర్ ద్వారా పనులు కేటాయిం చారు. నియోజవర్గంలోని బోదవాడ గ్రామం వద్ద ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం యాజ మాన్యం వారు సుమారు ఒక కోటి రూపాయలు విరాళంగా అందజేశారు. డిస్ట్రిక్ మైన్స్ ఫౌండే షన్ ట్రస్టు(డి ఎం ఎఫ్ టి) నుండి రెండు కోట్ల రూపాయలు,ఈ టెండర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ (పిహెచ్) విజయ వాడ ద్వారా సుమారురూ. 35 లక్షల, యస్.యఫ్. టి ద్వారా మొత్తంగా సుమారు రూ.5 కోట్ల పను లను టెండర్‌దారునికి అప్ప గించారు. వాస్తవాలను పరిశీలిస్తే టెండర్‌దారుడు చేసిన ఒప్పంద పనులలో నాశి రకం,అసంపూర్తిగా, అవగాహన లేకుండా పనులను పూర్తి చేసారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. దీనితో ఊర చెరువుని ఆనుకొని నివసిస్తున్న ప్రజలు చిన్న వానకి సైతం గోడ వెంబడి నీరు నిల్వ ఉండ టం, పూర్తి స్థాయిలో చెరువులో నిర్మించని పటిష్ట గట్టుకి అంచుల వల్ల అటు ప్రజలు,ఇటు వాహనదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇంత పెద్ద అభివృద్ధి పనులలో నాణ్యతా లోపం కనబడుతున్న ప్పటికీ సంబంధిత అధికారులు టెండర్ దారునితో కుమ్మక్కైయ్యారని అన్నారు. సుమారు 5 కోట్ల పనుల లో టెండర్‌దారుడు అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం ద్వారా తీసుకున్న సుమారు కోటి రూపాయల నగదుతో, 50 లక్షల రూపాయల ఖర్చు తో నాశి రకం పనులను పూర్తి చేసారనే వాదనలు వినిపిస్తున్నాయన్నారు. ఇటువంటి నాశిరకం పను లకు ప్రభుత్వ,ప్రజల సొమ్మును టెండర్ దారుణానికి అప్పనంగా అధి కంగా నగదును అధికారులు చెల్లించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నా యని, దీని పై కొందరు వ్యక్తులు హైకోర్టును సైతం ఆశ్రయించారని తెలిపారు. నాశి రకం పనులు పూర్తి చేసిన టెండర్‌దారునికి పెండింగ్ నగదును చెల్లిం చాలని జగ్గయ్యపేట మున్సిపల్ అధికారులు అత్యు త్సాహాన్ని చూపడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటు వంటి నాశి రకం పనులను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుం డా చూడాలని, అవగాహన లేని ఇంజనీరింగ్ అధి కారుల వల్ల ఇటువంటి నిర్మాణాల వల్ల పడుతున్న స్థానిక ప్రజల అవస్థలను పరిశీలించాలని,పటిష్టం లేని గట్టు నిర్మాణం వల్ల చెరువుకి అలుగు వచ్చి భవిష్యత్తులో గండి పడే పరిస్థితులు ఏర్పడవచ్చునని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై జరిగిన అవినీతి పై విచారణ చేపట్టి దీనికి కారకులైన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యువకుని బలవన్మరణం

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన ఒక యువకుడు పురుగుమందు సేవిం చి, బలవన్మరణానికి పాల్పడిన సం ఘటన చోటుచేసుకుంది. స్థానిక శ్రీని వాసనగర్‌కు చెందిన గోగుల మూడి భువనేశ్వర్‌రెడ్డి(28) అనే అవివాహిత యువకుడు కొద్దిరోజుల క్రితం పురుగు మందు సేవించి, ఆత్మహత్యాయత్నం చేశారు. గుర్తించిన కుటుంబసభ్యులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలిం చగా, అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మరణిం చాడు ఆత్మహత్యకు గల కార ణాలు తెలియరాలేదు. మృతుని తండ్రి వెంకటరెడ్డి అనారోగ్యంతో గతంలోనే మరణించారు. స్థానికంగా చురుగ్గా వ్యవహరించే భువనే శ్వరరెడ్డి మరణంపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

పద్మశాలీయ కులస్తులకు రాష్ట్ర పదవులు

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన ఇరువురు పద్మశాలీయ కులస్తులకు రాష్ట్రస్థాయి పదవులు లభించాయి. రాష్ట్రస్థాయిలో కులసంఘానికి సంబంధించిన ఆధ్యాత్మిక సంస్థ పద్మ బ్రాహ్మణ పురో హిత సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సంగెపు మాధవ రావును, చెరకు లక్ష్మణరావును రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ సంఘ బాధ్యులు లేఖలు పంపుతూ, వీరిని తాళ్లాయపాలెంలోని హరిహర క్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి సమావేశానికి ఆహ్వానించారు.

కష్టించే కార్యకర్తకు సముచితస్థానం

విశాలాంధ్ర - ఉయ్యూరు : పార్టీ కోసం అహర్నిశలు కష్టంచే కార్యకర్తకు సమితిత సముచిత స్థానాన్ని అందించే పార్టీ కార్యకర్తల పార్టీ తెలుగుదేశం అని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు వైవీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉయ్యూరు పిఎసిఎస్ అధ్యక్షుడుగా కూనపురెడ్డి వాసు తో పాటు నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం ఆదివారం స్థానికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన పాలకమండలిలో ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా అండగా నిలబడ్డారని ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు. పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూ రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నూతన పాలకవర్గం పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పూర్ణచంద్రరావు పట్టణ పార్టీ అధ్యక్షులు గుర్నాథరావు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్య సాధనలో అందరూ భాగస్వాములే

విశాలాంధ్ర - ఉయ్యూరు : జాతిపిత మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామిలవ్వాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు వై వి బి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముదునూరు గ్రామంలో ప్రముఖ రచయిత నాగులపల్లి భాస్కరరావు రచించిన లిటిల్ రిపబ్లిక్ లుగా గ్రామాలు అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సర్పంచుల సదస్సులో లిటిల్ రిపబ్లిక్కులుగా గ్రామాలు అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న రాజేంద్రప్రసాద్, మాజీ ఇంటెలిజెన్స్ ఐజి ఏబి వెంకటేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి, దేశానికి మేలు జరుగుతుందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని, గ్రామ సభలు పెట్టి వాటిలో తీర్మానం చేసుకొని మన గ్రామాభివృద్ధిని మనమే చేసుకోవాలని మీరు తలపెట్టే ప్రతి కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ అండగా ఉంటుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. మాజీ ఇంటెలిజెన్స్ ఐజి ఏబి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో నివసించే ప్రజలందరూ కూడా మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో సర్పంచులకు సహకరించాలని, అందరూ గ్రామ సభలు ఏర్పాటు చేసుకుని గ్రామంలో ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే మన గ్రామ ప్రజలకు ఉపయోగపడుతుందో మాట్లాడుకుని ఆ కార్యక్రమాలు సాధించుకొని దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు నాగేశ్వరరావు, కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోలి వసంత కుమార్, ముదునూరు గ్రామ సర్పంచ్ లక్ష్మీ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలుపాల్గొన్నారు.

డాక్టర్ జివి పూర్ణచందుకు విశాలాక్షి పురస్కారం

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ జి వి పూర్ణచందు విశాలాక్షి విశిష్ఠ సాహి తీ పుర స్కారం అందుకున్నట్లు జివి తెలిపారు. విశాలాక్షి మాసపత్రిక 16వ వార్షికోత్సవ సభలో ఈ పురస్కారాన్ని నెల్లూరు పుర మందిరంలో ప్రదానం చేశారని, కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆనం వెంకట రమణారెడ్డి, కోసూరు రత్నం, ఈతకోట సుబ్బారావు ప్రభృతులు పాల్గొ న్నట్లు, అనంతరం పూర్ణచందు మాట్లాడుతూ చాలినంత తెలుగు నేర్పించమని మాత్రమే భాషోద్యమం కోరుతూందని, డిగ్రీ స్థాయి వరకు తెలుగుని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరా రు. నెల్లూరులో తిక్కన విగ్రహాన్ని ప్రతిష్టించ వలసిందిగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం

విశాలాంధ్ర - బంటుమిల్లి : ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పరిపాలన సాగిస్తూ సుపరి పాలనతో తొలి అడుగులు వేస్తూ ముందుకు సాగుతుందని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిదిలోని రామవరపుమోడీ గ్రామంలో పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పర్యటిస్తూ గ్రామప్రజల సమస్యలను తెలుసుకుంటు సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్బంగా కృష్ణప్రసాద్ మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను సంవత్సరానికి కొద్దికొద్దిగా పెంచుతూ మోసపూరిత పరిపాలన సాగించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అనేక పథకాలను ప్రవేశపెట్టి వెనువెంటనే అమలు చేస్తున్నా ఎకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు .అలాగే గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలుసుకోవడానికి మీముందుకు వచ్చానని ,మీరు చెప్పిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తానని కాగిత హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

ఏకతాటిపై కుల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : కుమ్మర శాలివాహన అభివృద్ధికి, సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కుమ్మర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ హామీ ఇచ్చారు. అదివారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన సంఘం రాష్టస్థాయి సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ ఎమ్మెల్సీ, కుమ్మర శాలివాహన రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఫెడరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల ప్రజల అకాంక్షలు మేరకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. అలాగే మన కులస్థులు అందరు ఏకతాటిపై ఉండి సంఘిటితంగా కుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. జీవోనెం.310 వల్ల అనేక సమస్యలు ఉన్నాయని,అలాగే ఇటుకుల తయారికి అవసరమైన మట్టి గతంలో చెరువుల ద్వారా ఉచితంగా తీసుకువెళ్ళేవారని ప్రస్తుత ఆ విధానం అమలు చేయకోవటం వలన కులవృత్తులు వీడవలసిన రిస్థితి వస్తుందని ఇటువంటి అనేక సమస్యలు తన దృషికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృషికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఫెడరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్‌ను ఐలాపురం వెంకయ్య అధ్యక్షతన కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.కొత్తగా ఏర్పడిన 26 జిల్లాల కొత్త కమిటీలు ఏర్పాటు చేసి వివరములు సెప్టెంబరు 15వ తేదీలోగా పంపవలసినదిగా సభ్యులకు సూచించారు. ఈ సమావేశానికి 26 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - పెడన : ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ చింతలూరి సత్యనారాయణ, ఆధ్వర్యంలో పెడన శ్యామల నగర్ వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. తొలుత విశ్వకర్మ జెండా ఆవిష్కరణ చేసి బ్రహ్మశ్రీ పండిత గానాల మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పెడన పట్టణానికి నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు మేళ్ల మర్తి నాగేశ్వరరావు, అధ్యక్షులు పొన్నపల్లి గిరి శంకరరావు, సహాయ కార్యదర్శి ఆముదాలపల్లి నాగమల్లేశ్వరరావు, ట్రెజరర్‌గా కోలవెన్ను దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులు కొండపర్తి. విజయ శంకర్, ఉపాధ్యక్షులు అలుగోజు. శివరామకృష్ణ ప్రసాద్ (ఉరివి సిద్ధాంతి) వారిని నూతన కమిటీగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి ఎస్వి శ్రీనుబాబు, కోశాధికారి బ్రహ్మశ్రీ చిట్టూరి. ప్రవీణ్ కుమార్, పెడన, పెడన మండల విశ్వబ్రాహ్మణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం చూపించాలి : సీఐ

విశాలాంధ్ర - ఉయ్యూరు : విద్యతో పాటు ఆటపాటలు, కరాటే, మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిపట్ల చిన్ననాటినుండి ఆసక్తి పెంపొందించుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఉయ్యూరు సీఐ టీవీవీ రామా రావు అన్నారు. ఏజీఅండ్‌ఎస్ఎస్ కళాశాలలో నివాస్ కరాటే అండ్ మార్షల్ ఆర్ట్స్ అ కాడమి ఇండియా ఆధ్వర్యంలో కరాటే నేర్చుకున్న విద్యార్థులకు నిర్వహించిన కరాటే బె ల్ట్ గ్రేడింగ్ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసే కార్య క్రమంలో సీఐ పాల్గొన్నారు. ఈసందర్భంగా విజేతలను అభినందించి మాట్లాడారు. కరాటేవల్ల స్వీయ రక్షణ, ఇతర ప్రయోజనాలు తెలియజేసారు. జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు జి. కృష్ణ, నివాస్ కరాటే అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఇండియా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ పాల్గొని విజేతలను అభినందించారు.

ఈ రహదారికి మోక్షం ఎప్పుడో...!

- గోతులు మయంగా ఆర్అండ్‌బి ప్రధాన రహదారులు

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ మండలంలో అయ్యంకి పొలిమేరనుంచిమొవ్వ న్యాయస్థానం వరకు గల ఆర్ అండ్ బి రహదారి గోతులమయంగా మారి వాహనదారులను, పాద చారులనుసైతం ఇబ్బందుల పాలు చేస్తోంది. ఈ రహదారి అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నా నేటికీవిడుదల కాకపోవడంతో ఐదారు కిలోమీ టర్ల నిడివిగల ఆ రహదారి గోతులమయం గానే ఉండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్న రీతిలో కనపడుతోంది. వర్షాకాలంలో ఆ గోతు లలో నిలిచిననీళ్లు వాహనదారులను భయ భ్రాంతులనుగావిస్తోంది. ఇదే పరిస్థితి మొవ్వ మండలంలోని పలు రహదారులలో కనబడుతోంది. కూచిపూడి నుంచి బార్లపూడి మీదుగా కృష్ణాపురం వెళ్లే రహదారి పరిస్థితి అధ్వానంగా ఉంది. ముఖ్యంగా కూచిపూడి సెంటర్లో ట్రాఫిక్ ఐలాండ్ దగ్గర, రామాలయం దగ్గర, నాట్య కళా పీఠం, శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్ రహదారిపై ఏర్పడిన గోతులు వర్షాకాలంలో ప్రాణాంతకంగా మారు తున్నాయి. మండలంలో పలు రహదారులు వర్షాకాలంలో చెరువులను తలపిస్తున్నాయన్నది బహిరంగ రహస్యం. ఇప్పటికైనా పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు వర్లకుమార్ రాజా ఈ రహదారులపై దృష్టి సారించి ప్రజల ఇబ్బందులను తొలగించడానికి శాయి శక్తుల కృషి చేయాలనే ఆశాభావాన్ని ఆప్రాంత వాసులు వెల్లడిస్తున్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమ్మర క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమ్మర క్రాంతి కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్థానిక చుట్టుగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో కేశన శంకరరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామంలో సైతం బీసీ సంక్షేమ సంఘం ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు. జాతీయ స్థాయిలో సంఘం చేసిన పోరాటం వలనే జన గణనతో పాటు కుల గణన కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్ని కల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపామని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీసీ జెండా ఎగిరేలా సంఘం కృషి చేయాలని పిలుపుని చ్చారు. బీసీల ప్రయోజనాలు... సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎనుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బీసీల స్థితిగతులను మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు. రాజకీయ వర్క్ షాప్‌లు నిర్వహించి అత్యుత్తమ నాయకులుగా బీసీలను తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి పార్లమెంట్‌లో మూడు సీట్లు బీసీలకు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. అలాగే బీసీ రక్షణ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కేసన శంకరరావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా క్రాంతికుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ట్రెజరీ కన్నా మాస్టారు, గౌరవ అధ్యక్షులు నిమ్మల శేషయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర రావు, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ కోల అశోక్, రాష్ట్ర కోఆర్డినేటర్ బ్రహ్మానంద శర్మ, రాష్ట్ర నాయకులు బందారు సోమరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరు హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్, బీసీ సాంస్కృతిక కళా మండలి రాష్ట్ర కన్వీనర్ ముప్పాన వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, వివిధ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీఎంసీకి అవార్డుపై ముఖ్యమంత్రి అభినందన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్థ 'సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీస్ అవార్డ్' గెలుచుకుంది. ఈ సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరాం, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి సురేష్ కుమార్‌లతో కలిసి ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందించారు. తిరుపతిలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ అవార్డులు పొందిన ఆంధ్రప్రదేశ్‌లోని కార్పోరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ ఇంచార్జి ఎంహెచ్‌ఓ జె.రామారావు, కార్మికులు, హాజరయ్యారు.

విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు: జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం జన సైనికులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని ఆ పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి దేశంశెట్టి సూర్య అన్నారు. ఆదివారం పొన్నూరు వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చలివేంద్రం వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 40 మందికి బ్యాగ్స్ పంపిణీ చేశారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివెళ్లిన ఉయ్యాల శ్రీనివాసరావు, దుబాయి మస్తాన్

విశాలాంధ్ర-తాడేపల్లి: పట్టణ టీడీపీ కార్యాలయం వద్ద నుండి మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆదివారం సాయంత్రం టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ దుబాయ్ మస్తాన్, పట్టణ టిడిపి కార్యాలయం వద్ద నుండి డీజేతో ర్యాలీగా మంగళగిరి కి చేరుకొని వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, ఇట్టా పెంచలయ్య, అన్నెం కుసుమ, కటాబత్తుని నిర్మల, సాగర్, జి.నాగేశ్వరరావు, ధనుజ్, టి.గోపి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మకు బోనాలు సమర్పణ

విశాలాంధ్ర-తాడేపల్లి: శ్రీ శ్వాసనామ సంవత్సరం ఉత్తరాయణం ఆషాడ మాసం కృష్ణపక్షం దశమి సందర్భంగా ఆదివారం గుండిమెడ గంగానమ్మ దేవాలయంలో అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పాటి బండ్ల నారాయణరావు మాట్లాడుతూ శ్రీ గంగానమ్మ తల్లి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాన్ని బోనాల కుండలతో, మేళ తాళాలతో ప్రతి వీధిలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించినట్లు తెలిపారు. అమ్మవారిని సంప్రదాయ బద్ధంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో నైవేద్యంగా సమర్పించినట్లు తెలిపారు.

సీపీఐ పోరాట ఫలితమే నివేశన స్థలాల కోసం అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: సీపీఐ పోరాట ఫలితంగానే నగరంలోని అర్హులైన పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం కోసం అర్జీలు స్వీకరిస్తున్నారని సీపీఐ సీనియర్ నాయకులు జి.సురేష్ బాబు హర్షం వ్యక్తంచేశారు. స్థానిక సంగడిగుంట శాఖ మహాసభకు సిలివేరు శివ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్న స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని, శ్రామిక వర్గానికి 10 గంటల పని విధానంపై పునరాలోచించి క్యాబినెట్ నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శ్రామిక వర్గం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని ఆయన హెచ్చరించారు. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని విధి విధానాలను త్వరితగతిన వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సంగడిగుంట శాఖ నాయకులు ఎస్కే సుభానీ, ఉడతాసుబ్బారావు, ఎస్.కె రషీద్, దావూద్ ఆలీ, ఎం.వెంకట్రావు, సుబ్బయ్య, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు. శాఖ కార్యదర్శిగా ఎస్కే సుభానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వెళ్లిన వీరశెట్టి

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆదివారం సాయంత్రం చిర్రావూరు గ్రామం నుంచి భారీ ర్యాలీతో వీరిశెట్టి శ్రీనివాసరావు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చిర్రావూరు టిడిపి, జనసేన గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారికి బోనాలు

విశాలాంధ్ర-మంగళగిరి: దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారికి బోనాలు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. రంగిశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంగిశెట్టి జగదీష్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు కుంకుమలు సారె, బోనాలను సమర్పించారు. మేళ తాళాలు కనకతప్పెట్లు, విచిత్ర వేషధారణలతో అమ్మ వారి ఆలయం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. జనసేన మంగళగిరి నియోజకవర్గం సీనియర్ నాయకులు, జై కాపు సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి కొండలరావు, రంగిశెట్టి ఫౌండేషన్ సభ్యులు రంగిశెట్టి రమేష్, చెన్నం శెట్టి నాగరాజు, దోనె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

భయాన్ని జయిస్తే విజయం తథ్యం

విశాలాంధ్ర-తెనాలి: మనకు ఓటమి అనేది శత్రువుల వల్ల రాదు మనసులో ఉండే భయం వల్లనే వస్తుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప అన్నారు. కీ.శే. మొవ్వా విజయలక్ష్మి స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సమితి వ్యవస్థాపకుడు మొవ్వా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీమతి మొవ్వా విజయలక్ష్మి స్మారక పురస్కారాన్ని కాకినాడ జెఎన్‌టియుకె ఉపకులపతి డాక్టర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్ చేతులమీదుగా జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప అందుకుని అనంతరం జరిగిన సభలో ఆమె 'విద్యార్థులు-భవిష్యత్ సవాళ్ళు' అనే అంశంపై ప్రసంగించారు. సభకు సమితి వ్యవస్థాపకులు మొవ్వా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జస్టిస్ జ్యోతిర్మయి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థి దశ నుండే భయాన్ని జయించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే దాన్ని మించిన ఆయుధం లేదన్నారు. యుక్త వయస్సులో తాత్కాలిక ఆకర్షణలకు లోను కాకుండా చక్కటి వ్యక్తిత్వంం ముందుకు సాగితే జీవితంలో ఉన్నతస్థానానికి చేరుకుని ఉత్తమ పౌరులుగా దేశానికి ఉపయోగపడతారు. చైతన్యం ఎక్కడ ఉంటుందో ప్రగతి అక్కడ ఉంటుందన్నారు. కాకినాడ జెఎన్‌టియుకె ఉపకులపతి డాక్టర్ చేకూరి శివరామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన అమెరికా, జర్మనీ, జపాన్ వంటి దేశాలలో ఇంటర్ విద్యాభ్యాసం చేసిన వారిలో 80 శాతం పైబడి యువతులు డిగ్రీ చదువుతున్నారని, అదే మనదేశంలో ఈ సంఖ్య 30 శాతం కూడా ఉండటంలేదని ఉన్నతవిద్యను అభ్యసించే మహిళల శాతం పెరగవలసిన ఆవశ్యకత ఉందన్నారు. 2047 నాటికి మన దేశంలో పాఠశాల విద్యనభ్యసించినవారిలో అధికశాతం డిగ్రీ వంటి ఉన్నత విద్యను అభ్యసించడం వల్ల వికసిత్ భారతగా మారి అభివృద్ధి చెందిన దేశాల సరసన మనదేశం కూడా నిలుస్తుందని డాక్టర్ కృష్ణప్రసాద్ అన్నారు. తెనాలి ఎమ్మార్వో కె.వి. గోపాలకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తెరిగి పొగడ్తలకు పొంగిపోకుండా, తాత్కాలిక ఆకర్షణలకు లోను కాకుండా, కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారాన్ని కూడా నేర్చుకోవాలని సూచించారు. ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ మాట్లాడుతూ మాతృభాషను అశ్రద్ధ చేయకుండా, సమాజంతో చక్కని స్నేహసంబంధాన్ని కలిగి వుండి, చెడువ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి జరిగినా, చెడు జరిగినా నాదే బాధ్యత అని ప్రవర్తిస్తే ఈ నియమాలు వజ్రకవచంలా మనల్ని కాపాడతాయి అన్నారు. వెంకట్ స్వాగతం పలికిన ఈ సభలో డాక్టర్ వి. శ్రీనివాస రావు, మొవ్వా సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. శ్రీమతి మొవ్వా విజయలక్ష్మి స్మారక పురస్కారాన్ని జస్టిస్ జ్యోతిర్మయికి అందించి ఆమె భర్త డాక్టర్ వి. శ్రీనివాసరావుతో కలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం గత విద్యా సంవత్సరం తెనాలి మండల ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి టెన్త్‌లో 550కు పైగా మార్కులు సాధించిన 60మంది టెన్త్ విద్యార్థులకు ఒక్కొక్కరిని రూ. 5 వేల నగదును బహూకరించి, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్, ఓంకార్ ప్రసాద్, నాగభూషణం, తాతాజీ, కొరటాల ఈశ్వర్‌చంద్, న్యాయవాది జగదీశ్వరి పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, బాలబాలికలు, మొవ్వా సత్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు సీఆర్ మోహన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పోరాట యోధుడు, కార్మిక కర్షక ప్రజా సమస్యల కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు సీఆర్ మోహన్ అని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. ఆదివారం ఆయన సంస్మరణ సభను పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఎన్ఆర్‌టీ సెంటర్‌లో ఉన్న సీఆర్ మోహన్ స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం సభలో సీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ నుంచి స్ఫూర్తి పొందాలని, పార్టీ ప్రకటించిన ప్రతి కార్యక్రమంలోనూ చురుగ్గా పాల్గొని ఎందరికో ఆదర్శప్రాయుడుగా నిలిచారని తెలిపారు. నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడిగా చివరివరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగారని, హక్కుల నేతగా, పోరాటయోధుడిగా, ప్రజా నాట్యమండలి కళాకారుడిగా, జాతీయ అంతర్జాతీయ అంశాలపై అవగాహన ఉన్న మేధావిగా ఆయన ప్రజల గుండెల్లో ఎప్పటికి నిలిచి ఉంటారని వివరించారు. ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మిన సీఆర్ మోహనరావు అనేక ఐక్య ఉద్య మాలను నిర్మించి ఇందులో రాజకీ యపార్టీలు, ప్రజా సంఘాలను మమేకం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం పునరంకితం అవతామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏపీ మహిళాసమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు కందిమల్ల వెంకటేశ్వర్లు, ఎలికా శ్రీనివాసరావు, తుబాటి సుభాని, సృజన్, చౌటుపల్లి నాగేశ్వరరావు, కొమరగిరి చెంచయ్య, అంజయ్య,జయరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేతల నివాళి

కవి కరీముల్లాకు ఘన సత్కారం

విశాలాంధ్ర - వినుకొండ : హిందూపురంలో భారతీయ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి కరీముల్లాకు తిరుపతి వేంకట కవులు సాహిత్య పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. వక్తలు కరీముల్లా సాహిత్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజల్ శ్రీనివాస్, ప్రముఖ ఎడిటర్లు వైఎస్ఆర్ శర్మ, బిక్కి కృష్ణ, విమలసాహితి జనార్దన్ తదితర జర్నలిస్టులు, కవులు, రచయితలు పాల్గొన్నారు. కరీముల్లా రాసిన పుస్తకాలు తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడిని సృష్టించి తెలుగు భాషకు సరికొత్త సొగసులద్దాయని తెలిపారు. అబాబీలు అనే నూతన వచన కవితా ప్రక్రియ ఆవిష్కరించిన కరీముల్లా అనేక మంది కవులకు మార్గనిర్దేశకులయ్యారని ప్రశంసించారు.. భారతీయ సాహిత్య సేవాసమితి అధ్యక్షుడు, టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ నిర్వహించిన సభ విజయవంతమైంది.

రోటరీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణం లో ఆదివారం మొక్కలు నాటారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కాపు వెంకట్రావు ఆధ్వర్యంలో వారి కుమారుడు ఎన్నారై కాపు రామకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు పిల్లలకు నీడనివ్వడం, పండ్లను ఇవ్వడం కోసం మామిడి, కొబ్బరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు తోటకూర వెంకట నారాయణ, సాంబయ్య, గల్లా సాంబశివరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, విద్యార్థులు తదితరులు వున్నారు. అలాగే కోటప్పకొండలో వున్న ధనమ్మ అన్నదాన సత్రంలో నిత్యావసర సరుకులు, దుప్పట్లు, మెడిసిన్స్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద సేవాసమితి అధ్యక్షులు వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ కాపు వెంకట్రావు సమాజానికి చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాపు వెంకట్రావు, తోటకూర వెంకటనారాయణ, మేడూరి వాసుదేవరావు, తదితరులున్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వసంతోత్సవం

విశాలాంధ్ర - వినుకొండ : అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి 16 రోజుల పండుగ కార్యక్రమాన్ని స్వామివారికి వసంతోత్సవ సందర్భంగా ఆలయంలో మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పొంగళ్ళు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ పుర ప్రముఖులు సీనియర్ న్యాయవాదులు, పోట్లూరి సైదారావు దంపతులు మరియు ఎక్సైజీ ఎలవర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎక్స్ చైర్మన్ జివి రమణ ప్రత్యేక పూజలు పాల్గొని విశ్వమాత గోసంరక్షణ నిర్మాణాలను పరిశీలించి అభివృద్ధి చేసిన సేవకులను ప్రత్యేకంగా అభినందించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చారిత్రాత్మకమైన ఈ దేవస్థానంలో భక్తులకు సాధువులకు పేదలకు ఆదివారం నుంచి వంట ఏర్పాటు చేసి ప్రసాదం పంపిణీ జరుగుతుందని ఆలయ సేవకులు జాజుల మాల్యాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటుకూరి కృష్ణవేణి, పిడతల రమ, పత్తి భ్రమరాంబ, బదిక నరసింహారావు, కాకుమాను రామారావు, బ్రాహ్మణపల్లి అన్నదాన కమిటీ వాటి మీద బజార్ అన్నదాన కమిటీ మహిళా భక్త బృందం విశేషంగా పాల్గొన్నారు.

శారదా కాలనీ ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: శారదా కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలందరికీ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక 53వ డివిజన్ శాఖ మహాసభ రసూల్ నగర్‌లో నిర్వహించారు. ఈ శాఖ మహాసభకు మహబూబ్ బాషా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మాల్యాద్రి మాట్లాడుతూ శారదా కాలనీలో అనేక సంవత్సరాలుగా నివాసముంటున్న ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం అదాని ఆస్తులు పెంచటం కోసం రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి నరేంద్ర మోడీకి చంద్రబాబు నాయుడు వీర విధేయుడు అని నిరూపించుకోవడం కోసం చేస్తున్న ఈ పని వల్ల ప్రజలు విద్యుత్ బారాలు పెరగటంతో తీవ్ర ఆందోళనకి గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్ల రద్దు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చల్లా మరియదాసు,అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, శారదకాలనీ ఏరియా వివిధ డివిజన్ కార్యదర్శిలు దండు రవీంద్రబాబు, విరిగినేని వెంకటేశ్వరరావు, రాగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా షేక్ మహబూబ్ బాషాను, సహాయ కార్యదర్శిగా డానియల్ ఈ శాఖ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర - పెదకూరపాడు: నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులుగా ఎన్నికైన నాగేశ్వరావును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అభినందించారు. మీడియా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుభాని జాయింట్ సెక్రెటరీ సుకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెంబర్ ప్రసాద్ పెండ్యాల శ్రీనివాసరావు మెట్రో నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక అంకమ్మ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని బుచ్చిపాలెం గ్రామంలో కొలువుదీరిన రేణుక అంకమ్మ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రామ దేవతలను పూజించటం వలన పాడి పరిశ్రమ, ఆయురారోగ్యాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. రేణుకా అంకమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ పరుచూరి నాని పాల్గొని రెండు రోజుల నుండి పూజలు నిర్వహిస్తూ ఆదివారం వచ్చిన భక్తులకు తీర్థప్రసాలతో పాటు 5000 మందికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఇంటి పట్టాలకు అర్జీలు అందజేత

విశాలాంధ్ర - వినుకొండ : ముట్లకుంట కాలనీలో డబ్ల్యూహెచ్ఓ ఆర్సీ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ మహమ్మద్ బాషా పర్యవేక్షణలో నూతన ఇంటి పట్టాలు, ఇంటి స్థలాలు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల కొరకు కాలనీవాసుల నుండి అర్జీలను లాయర్ల ఆధ్వర్యంలో తీసుకున్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక పి.ఎ.ఎస్ కళాశాలలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్), పెదకాకాని శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆదివారం సంయుక్తంగా నిర్వహించిన నాలుగవ ఉచితకంటి వైద్యశిబిరం విజయవంతమైంది. నిర్వాహకులు కాకుమాను నాగేశ్వరరావు, వెంకట సుబ్బారావులు మాట్లాడుతూ 550 మందికి వైద్యపరీక్షలు చేయించగా 275 మంది శుక్లముల ఆపరేషన్లకు వైద్యులు ఎంపిక చేశారని తెలిపారు. ఈశిబిరంనందు గ్రామపెద్దలు, శంకరకంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మారియా, డాక్టర్ అశ్విని, వైద్య సేవలు అందించగా, హాస్పటల్ సమన్వయకర్త బి.నాగబాబు పాల్గొన్నారు. పి.ఎ.ఎస్ కళాశాల ఎన్.సి.సి విద్యార్థులు తమ సేవలను అందించారు.

పారా క్రీడాకారుడు శ్యామ్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-దుర్గి: విశాఖపట్నంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకోసం శనివారం నిర్వహించిన తలసేమియా రన్ వైజాగ్ లో శ్యాప్ చైర్మన్ రవి నాయుడు చొరవతో సాధారణ క్రీడాకారులతో సమానంగా పారా క్రీడాకారులను గుర్తించి ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అంతర్జాతీయ పారా క్రీడాకారులు ఇంజమూరి శ్యామ్ (పల్నాడు జిల్లా,దుర్గి)ని ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రం అందజేశారు. పారా క్రీడాకారులను గుర్తించి వారికి సన్మానించిన ఎన్టీఆర్ ట్రస్ట్ వారికి, నారా భువనేశ్వరికి సాధారణ క్రీడాకారులతో పాటు పారా క్రీడాకారులకు కూడా సమానంగా అవకాశం కల్పించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) చైర్మన్ రవి నాయుడుకి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 'శ్యామ్' కి ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్ మాదిగ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్యామ్ భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆయన అన్నారు.

సంపద సృష్టించడం మాని..
సహజ సంపద దోపిడీ ఆపండి

చింతలపూడి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పల్నాడులో గ్రానైట్ మాఫియా రెచ్చిపోతూ అడ్డుకున్న అధికారులని బెదిరించే స్థాయికి వెళ్లడం ఆందోళనకరమని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆరోపించారు. సరిహద్దు ప్రాంతంలో అక్రమంగా వెళ్తున్న గ్రానైట్ లారీలను వాణిజ్య పన్నులు శాఖ స్వాధీనం చేసుకున్న సంఘటనపై తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వ చర్యలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంపద సృష్టిస్తానంటూ పదేపదే చెప్పే సీఎం చంద్రబాబు నాయుడుకు పలనాడులోని సరిహద్దు ప్రాంతం నుండి అక్రమంగా తరలిపోతున్న గ్రానైట్ లారీల విషయం తెలియక పోవడం ఆశ్చర్యకరం. సుపరిపాలనలో సంపద సృష్టిస్తానన్న విషయన్ని విస్మరించి సహజ వనరుల సంపద దోపిడీకి గురవుతుంటే స్పందించకపోవడం వెనుక దాగిన లోపుచీని బహిర్గతం చేయాల్సిన అవసరం కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. గత 20 ఏళ్లుగా ప్రభుత్వం ఏదైనా గ్రానైట్ అక్రమ రవాణా జరుగుతూనే ఉందని గుర్తు చేశారు. ఈ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఎందుకు దృష్టి సారించడం లేదన్నారు. దాచేపల్లి మండల సరిహద్దు ప్రాంతంలో 16 లారీలను శనివారం రాత్రి వాణిజ్య పన్నుల శాఖాధికారులు స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించడం జరిగే క్రమంలో మాఫియా ముఠా సభ్యులు అధికారులపైనే హతమారుస్తామంటూ తిరగబడటం చర్చనీయాంశమైంది. గతంలో కూడా ఇలాంటి సంఘటన జరిగితే అధికారులు లారీల సీజ్‌తో సరిపెట్టడం వెనక వున్న అంతర్యం ఏమిటన్నది ప్రశ్నగా మిగిలింది. కావున కూటమి ప్రభుత్వం సత్వరమే సరిహద్దు అక్రమంగా తరలిపోతున్న సహజ వనరుల సంపదను నిలువరించి ప్రభుత్వాదాయానికి అండేలా చూడాలని అశోక్ కుమార్ గుర్తు చేశారు.

రైతుల అంగీకారంతో భూ సమీకరణకు వెళ్లాలి

విశాలాంధ్ర-తాడికొండ: రైతుల అంగీకారంతోనే భూ సమీకరణకు వెళ్లాలని ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిడుముక్కల గ్రామంలో కోటేశ్వరరావు చేస్తున్న దీక్ష ఆదివారానికి 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కు రాజధాని అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలోనే తాడేపల్లి, మంగళగిరి, తుళ్లూరు మండలాల్లోని 29 గ్రామ ప్రజలు 33,000 ఎకరాలను రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చారని గుర్తు చేశారు. ఉన్న భూములను అభివృద్ధి చేయకుండా మరల భూ సమీకరణ ఏమిటని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఎకరాకు రూ.కోటి చెల్లించాలని పేద కుటుంబాలకు రూ.10000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, తలశిల సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని, పెంచబోమని, ట్రూ అప్ చార్జీలను తగ్గిస్తామని కూటమి ప్రభుత్వం చెప్పినమాట తప్పకుండా వెంటనే స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. శారదా కాలనీలో 50వ డివిజన్ శాఖ మహాసభ పూర్ణచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సభలలో కూటమినేతలు లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని మీకు తెలుగుదేశం అండగా ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ సీపీఐ 1925లో ఏర్పాటు అనంతరం అనేక పోరాటాలకు నాయకత్వం వహించి వందేళ్లు పూర్తి చేసుకుందని డిసెంబర్ 26 కి 101వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని వెల్లడించారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరుగుతున్న నగర, జిల్లా, రాష్ట్ర, జాతీయ మహాసభలను విజయవంతం చేసుకుని ముందుకు వెళ్దామని చెప్పారు. 54 డివిజన్ కార్యదర్శి రాగం నాగరాజు మాట్లాడుతూ ప్రజల అభీష్ట మేరకు సెల్ టవర్ల నిలువుదల చేసి వారి ఆరోగ్యాలను కాపాడడంలో సీపీఐ పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమంలో 48వ డివిజన్ కార్యదర్శి ఎరిగినని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మహాసభలో తొమ్మిది మందిని కార్యవర్గ సభ్యులుగా, కమిటీ కార్యదర్శిగా దండు రవీంద్రబాబు, సహాయ కార్యదర్శిగా చింతల బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అమ్మవారికి అషాడం సారే సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-పెదకాకాని: మండల కేంద్రమైన పెదకాకాని లోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో ఆదివారం నాడు శ్రీ భ్రమరాంబా అమ్మవారిని కూరగాయలు, ఆకుకూరలు, వివిధ రకముల పండ్లు, డ్రై ఫ్రూట్స్ మరియు సుగంధ ద్రవ్యములతో అత్యంత వైభవోపేతముగా శాకంబరీ దేవిగా అలంకరించినారు. శాకంబరీ దేవి అమ్మవారిని దర్శనమునకు వేలాదిగా భక్తులు విచ్చేసినారని ఆలయ ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. శ్రీ భ్రమరాంబా అమ్మవారికి గౌరవ పొన్నూరు శాసన సభ్యులు దూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు పెదకాకాని గ్రామం తరుపున గ్రామ ఆషాడం సారె సమర్పించారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, అర్చక సిబ్బంది గౌరవ శాసన సభ్యులు దూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. దేవస్థానము అర్చకులు మల్లేశ్వర స్వామి వారికి, శ్రీ భ్రమరాంబా అమ్మవారికి పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దంపతులచే ప్రత్యేక అభిషేకములు, పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

నారెడ్కో కాపిటల్ జోన్ గుంటూరు సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: నారెడ్కో కాపిటల్ జోన్ గుంటూరు సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం రాత్రి గుంటూరు క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘ గౌరవఅధ్యక్షులుగా పెరవలి నాగవంశీ , కె.సి.అంకారావు అధ్యక్షునిగా, మాదాల శ్రీనివాసరావు, కార్యదర్శిగా, చిన్న తిరుపతయ్య కోశాధికారిగా , వైస్ ప్రెసిడెంటుగా శ్రీనాథ్, యోగేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మిగిలిన అన్ని పదవులకు సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా ప్రధాన సలహా దారు చుక్కపల్లి రమేష్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలూరి బైరాగి, శారద శత జయంతి సభ

విశాలాంధ్ర-తెనాలి : సాహిత్య అకాడమీ, స్వాతంత్ర సమరయోధుడు వడ్లమూడి గోపాల కృష్ణయ్య- వెంకట లక్ష్మమ్మ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత శారద, ప్రముఖ కవి ఆలూరి బైరాగి శత జయంతి సభ తెనాలి పెన్షనర్స్ భవనంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రవాస భారతీయులు డాక్టర్ బాబూ ఆర్ వడ్లమూడి సభకు అధ్యక్షత వహించారు. తెలుగు సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు వల్లూరు శివప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు డాక్టర్ పాపినేని శివశంకర్ (ఆలూరి బైరాగి జీవితం రచనలు), పెనుగొండ లక్ష్మీనారాయణ (శారద జీవితం, రచనలు) అంశాలపై ప్రసంగించారు. ముఖ్య అతిథిగా సుప్రసిద్ధ రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, విశిష్ట అతిథిగా శారద కుమార్తె శారద పాల్గొన్నారు. అనంతరం తొలి సదస్సుకు కొత్తపల్లి రవిబాబు అధ్యక్షత వహించగా, కందిమళ్ళ శివప్రసాద్, కొర్రపాటి ఆదిత్య, పేరిశెట్టి శ్రీనివాసరావులు ఆలూరి బైరాగి కవిత్వం, కథలు, నవల, నాటకం, హిందీ సాహిత్య కృషి వంటి అంశాలపై పత్ర సమర్పణ జరిగింది. మధ్యాహ్నం సదస్సులో ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కె. శరత్‌చంద్ర జ్యోతిశ్రీ, చెరుకూరి సత్యనారాయణలు శారద కథ, నవల, సాహిత్యంపై పత్ర సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి తుమ్మల కిషోర్‌కుమార్, అరసం జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, అరసం కార్యవర్గ సభ్యులు పరుచూరి అజయ్ కుమార్, మోతుకూరి అరుణ కుమార్, సాహిత్యకారులు ముత్తేవి రవీంద్రనాథ్, వెన్న వల్లభరావు, చందు నాగేశ్వరరావు, పట్టణ రంగస్థల కళాకారులు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు, ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జానీ, శారద కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సమాజం పునరుజ్జీవనానికి కృషి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: ఆంధ్ర రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అరండల్ పేట మూడో లైన్ శ్రీ దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం ప్రాంగణం వద్ద ఆదివారం మహజన సభ నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సమాజం మహజన సభ సాక్షిగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా దేశీయ విశ్వబ్రాహ్మణులందరికీ, మహిళలకు ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.నంద వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస సుధాకర్ రావు, కార్యదర్శి పూసపాటి గిరిధర్, కోశాధికారి కందేపు వెంకట్రావు, జి నాగ వాసుదేవరావు, అద్దంకి భద్రయ్య, కొమ్మూరి రావణబ్రహ్మ, శరత్ కుమార్, కాజా భరద్వాజ, చందు, ఎలక్షన్ కమిటీ చైర్మన్ పాములపాటి మల్లేశ్వరరావు, సభ్యులు కె గణేష్ బాబు, అత్తలూరి శ్రీధర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, 6/3 చంద్ర మౌళినగర్, స్వామి అపార్ట్‌మెంట్స్, అంజనాద్రి బ్లాక్, ఫ్లాట్ నెం-2 కాపురస్తురాలు వుయ్యూరు శివ నాగేశ్వరరావు గారి భార్య అంజలీదేవి గారి సూచనమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు మామగారైన వుయ్యూరు వెంకటేశ్వర్లు గారి పేరున గల ఒరిజినల్ దస్తావేజు నెం.4034/2003 మరియు దస్తావేజు నెం.1809/2001గల దస్తావేజులు మరికొన్ని డాక్యుమెంట్స్ ఒక బ్యాగులో పెట్టుకొని బృందావన్ గార్డెన్స్ నందు జిరాక్స్ కొరకు ది.18-07-2025న వెళ్ళిన క్రమంలో మార్గమధ్యంలో పోయినవి. సదరు ఒరిజినల్ దస్తావేజులు కోసం ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింట్లకు గాని అందజేయగలరు. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఎవరికైనా అన్యాక్రాంతంచేసిన నా క్లయింటు తీసు కొను చట్ట పరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

చిట్టినేని అశ్విన్ బాబు, అడ్వకేట్,
తారకరామనగర్ 7వలైను, యస్.వి.యన్.కాలనీ,
గుంటూరు. సెల్:9704309980

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 23 / 2023

పిటీషన్ :
కొప్పుల లక్ష్మారెడ్డి ...పిటీషనర్
మరియు
రెంటాళ్ళ ఆంజనేయులు మరియు 50 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్

To
R-4:కర్నాటి కేశవరావు, S/o.లక్ష్మీ చెన్నకేశవరావు, మాచర్ల పట్టణం మరియు మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు ఐ.పి. నందు మీరు రెస్పాండెంట్ నెం.4 అయిన మీకు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినను ముట్ట నందున మీకు నోటీసు నిమిత్తం ఈ పబ్లికేషన్ ద్వారా తెలియజేయునది శ్రీ కోర్టు వారు ది.30-07-2025కి వాయిదా వేసి యున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉ॥గం. 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ తరపు ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు లేనిచో సదరు ఐ.పి.ని మీ వరోక్షముందు విచారించి తీర్మానించబడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
వాయిదా తేది: 30-07-2025.

పఠాన్ చినమస్తాన్, B.A. LL.B.,
పిటీషనరు తరపు న్యాయవాది, మాచర్ల. సెల్: 9866082828

NOTICE

THE EMPLOYEES INSURANCE COURT AND CHAIRMAN, INDUSTRIAL TRIBUNAL CUM PRESIDING OFFICER LABOUR COURT GUNTUR

C.C. No. 9/2024

Between:
Employees' State Insurance Corporation, Having its Regional Office at 48-7/32A. Ministry of Labour & Employment, Govt. of India, ESI Road, Gunadala, Vijayawada, A.P.-520004. Rep. by its Authorized person Social Security Officer. ....Complainant
And
M/s. Hotel Annapurna and Another ....Accused.

To,
Accused-1:M/s. Hotel Annapurna, Rep. by its Proprietor P.Nageswara Rao, By-pass Road, Ankireddypalem, Guntur.
Accused-2:Sri P. Nageswara Rao, Proprietor, C/o. Hotel Annapurna, By-pass Road, Ankireddypalem, Guntur.

పై నెంబరు కేసులో ముద్దాయిలు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు నిమిత్తం ది.28-07-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని. లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీపరోక్షంగా విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 28-07-2025.

గాదె ఎరుకల రెడ్డి, కంప్లైనెంట్ తరపు అడ్వకేట్,
బ్రాడీపేట, గుంటూరు, సెల్: 9848349516

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గురజాల వారి కోర్టు నందు
E.P. 48/2024 in O.S. 245/2017

పిటీషన్:
కూరపాటి కోటేశ్వరరావు - D.Hr
వర్సెస్
జిట్టా గురునాథం (DIED) - J.Drs
మరియు ఇతరులు

To
J.Dr No.4 : జిట్టా వరలక్ష్మి, D/o. గురునాథం, (లేటు) హిందూ, 28 సంవత్సరములు, ఇంటి పని, R/o. డోర్ నెం :1-1, PWD కాలనీ, OPP. వాటర్ ట్యాంక్, పిడుగురాళ్ల టౌన్, మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు E.P: నందు 4వ J.Dr అయిన మీకు కోర్టువారు నోటీసుల నిమిత్తం మీకు ఎన్నిమార్లు ఆర్డర్ వేసిననూ, మీరు తీసుకో నందున పత్రికా ముఖమున తెలియజేయునది ఏమనగా ది. 29-7-2025న తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గాని, లేదా ప్లీడర్ గారి ద్వారా గాని, శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షపణలను తెలియజేయని ఎడల మీ వరోక్షమందు పై E.P. తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా ది.29-7-2025.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం. శ్రీనివాసరావు, ఎస్. శ్యామలాదేవి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు
గురజాల - 522415. సెల్ : 9848583839

నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా మునగోటి

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన మునగోటి శ్రీనివాస రావును ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు భైరపట్నం రామకృష్ణ ఆదివారం తెలిపారు. అనంతరం నియోజవర్గ సీపీఐ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతి పట్టణంలో జరిగిన సిపిఐ 16వ మహాసభ సందర్భంగా మూడుసార్లు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా ఎన్నిక పట్ల జిల్లా సిపిఐ పార్టీకి, రాష్ట్ర పార్టీకి, ఏరియా పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గ ప్రజల సమస్యలు అధ్యయనం చేసి ప్రజల వైపున పోరాటం చేస్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం నియోజవర్గ సీపీఐ కౌన్సిల్ సభ్యులుగా 41 మందిని కమిటీ సభ్యుడుగా 11 మందిని మహాసభలో తీర్మానం చేసి ప్రకటించారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తా: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరి పేట: పట్టణంలోని 17వ వార్డుకు చెందిన రాచుమల్లు నగర్ వాసులు పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. గవర్నమెంట్ హాస్పిటల్ పడమర వైపున ఉన్న రోడ్డును అభివృద్ధి చేసి సిమెంట్ రోడ్డు, సైడ్ కాలువలు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా కాలనీవాసులు కోరిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో లోక్ సత్తా పార్టీ నాయకులు మాదాసు భాను ప్రసాద్, రాచుమల్లు నగర్ కాలనీవాసులు రమేష్, ప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: మున్సిపల్ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెను, సహేతుకమైన వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి సమ్మెను విరమింప చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు. సమ్మెలో భాగంగా తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, డి వెంకట్ రెడ్డి, మేస్త్రి శ్రీనివాసరావు, డేవిడ్, మరియమ్మ, సంతోషం, కొండయ్య పాల్గొన్నారు.

చెస్ క్రీడలతో ఏకాగ్రత పెంపు : ఎంఈవో

విశాలాంధ్ర-మాచర్ల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని ఎంఈఓ అల్లి సురేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కోదండ రామాలయంలో జిల్లా చెస్ అకాడమీ కోచ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఈఓ అల్లి సురేష్ మాట్లాడుతూ చెస్ క్రీడలు ఏకాగ్రతను పెంచి, మానసిక ఒత్తిడిని దూరం చేయడంలో దోహదపడతాయన్నారు. చిన్నారులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి, మెదడుకు మేతనిచ్చే చదరంగాన్ని నేర్పిస్తూ వారిలోని ప్రతిభను వెలుగు తీసేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్న కోచ్ కిరణ్ కృషి అభినందనీయమన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, చక్రధర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కుర్రి సాయి మార్కొండా రెడ్డి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు సంజీవ్ నాయక్, దీక్షిత, కేవిన్ మోజెస్ లకు ప్రశంసా పత్రాలు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దశరథన్, ఒరుగంటిచెన్నకేశవరావు, మేడం నాగేశ్వరరావు అధ్యాపకులు ఆవుల ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ప్రజా విశ్వాసం: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నియోజకవర్గంలో పర్యటించిన ప్రతి చోట రోడ్లు, డ్రైన్లు, పారిశుధ్య నిర్వహణ, నిర్మాణాలు రూపేణా ఏదో ఒక అభివృద్ధి జరుగుతూనే ఉందని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై 95శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని 43వ డివిజన్లో స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని)తో కలిసి 'సుపరిపాలన - తొలి ఏడాది' కార్యక్రమంలో ఆదివారం మంత్రి పెమ్మసాని పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజాభిప్రాయాలను ఆయన స్వయంగా సేకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రజలు తనతో స్పష్టంగా పంచుకున్నారని చెప్పారు. వీధికుక్కల సమస్యపై చట్టపరమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జంతు సంరక్షణ చట్టాలను దృష్టిలో పెట్టుకొని సురక్షితమైన పరిష్కార మార్గం వెతుకుతున్నామని తెలిపారు. ఇక ఇళ్ల పట్టాల సమస్యల విషయంలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో త్వరితంగా పరిష్కారం తీసుకువచ్చేలా కృషి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలపై
సీపీఐ పోరు: జంగాల

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: ఆటో కార్మికులకు ఎన్నికల ముందు ప్రకటించిన రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని ఎప్పుడు అందిస్తారని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆదివారం నగరంలోని లింగం భవన్లో జరిగిన ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఆటో కార్మికులకు రూ.15 వేల సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని, కార్మికులపై విధించిన ఇ చలానాలను రద్దు చేయాలని, రోడ్డుపై హక్కుతో జీవనం సాగించే ఆటో డ్రైవర్లను వేధిస్తున్న ఆర్టీవో అధికారుల తీరును తక్షణమే నియంత్రించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు సంవత్సరమవుతున్న పరిష్కరించలేదని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 36 రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సభలో ఆటో కార్మికుల సమస్యలను చర్చించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధులు తమ వేదనను వ్యక్తం చేశారు. ఈ మహాసభలో ఆటో డ్రైవర్స్ యూనియన్ సీపీఐ శాఖ కార్యదర్శిగా మంగా శ్రీనివాస్ ఏకగ్రీవంగా, 11 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కొత్త కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి వేదికపైనా పోరాడతామని, యూనియన్ ను బలోపేతం చేస్తామని చెప్పారు. ఈ సభలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజి బాబు, చల్లా మర్యాద దాస్, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, సహాయ కార్యదర్శి బాబర్ పాల్గొని మాట్లాడారు.

ఘనంగా జువ్వాది ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా జువ్వాది కిరణ్ చంద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు యార్డ్ చైర్మన్ గా జువ్వాది కిరణ్ చంద్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్తో పాటుగా వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్య రావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా నైనాల లావణ్య జగ్గరపు నాగకుమారి, బైరబోయిన పద్మావతి, నల్లొండ పరమేశ్వరరావు, వీరిశెట్టి శ్రీనివాసరావు, మేడిశెట్టి కిషోర్, మన్యం మల్లేశ్వరి, ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, షేక్ తస్లీమా, ఎండ్రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, వల్లభాపురం స్వర్ణకుమారి, నక్క రాజేశ్వరి లు ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామం నుంచి మార్కెట్ యార్డ్ చైర్మన్ జువ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలుదేరి మంగళగిరి పురవీధుల గుండా మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. మార్కెట్ యాడ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జువ్వాది కిరణ్ చంద్ ను పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ కార్యదర్శి పి ప్రభారాణి, టిడిపి గుంటూరు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, టిడిపి కృష్ణాయ పాలెం గ్రామ అధ్యక్షులు ఆవల రవి కిరణ్, ఆరుద్ర సత్యం, మాదాల రమేష్ బాబు, దానబోయిన సుందర్రావు యాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, జువ్వాది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మోదీని గద్దె దించేందుకు సమాయత్తం కావాలి : జంగాల

విశాలాంధ్ర-అమరావతి: మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ సామాన్య ప్రజలపై ధరల పెంచి వారి జీవితాలతో చెలగాటమాడుతూ ప్రభుత్వం విధానాన్ని కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీని గద్దె దించేందుకు సమాయత్తం కావాలని సిపిఐ నేతలకు, శ్రేణులకు రాష్ట్ర సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ 16వ సభ అమరావతి పట్టణంలో ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభకు కారంపూడి చెన్నకేశవ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలలో ప్రజా జీవితాన్ని ఆదుకోవడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందారని అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం విధానాలను సభ్య సమాజం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాస రాంబాబు, జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్, ముసునూరి రమేష్, అమరావతి మండల సీపీఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు, పెద్దకూరపాడు సీపీఐ కార్యదర్శి పట్టా నాగుల మేర, బెల్లంకొండ మండల సీపీఐ కార్యదర్శి పి వెంకట్రావు, క్రోసూరు మండల సీపీఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు, నియోజవర్గ కార్యవర్గ సభ్యులు శరణు విజయ్, పోదుగుంట నాగరాజు, మంత్రాలు, అమరావతి పట్ల సిపిఐ కార్యదర్శి ముని, పెదకూరపాడు పట్టణ సిపిఐ కార్యదర్శి నేలపాటి ఏసోబు, అచ్చంపేట పట్టణ సిపిఐ కార్యదర్శి సంపంగి ఏడుకొండలు, బందారు శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి ఆరేటి రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొని గీతాలు పాడారు. సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌లకు యూనిఫామ్‌లు అందజేత

విశాలాంధ్ర - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి, పెంటేల వారి గూడెం, దబ్బాకుపల్లి ఆటో స్టాండ్ లో ఆటోలు నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న వారికి పోలంపల్లి తెలుగుదేశం పార్టీ ప్రముఖ యువ నాయకులు దారెల్లి చిరంజీవి గారు తన సొంత ఖర్చులతో సుమారు రెండు లక్షల రూపాయలతో ఆటోల వారికి యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ వత్సవాయి నుండి పోలంపల్లి వరకు ఆటోలు నడుపుకొని జీవితాన్ని కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లు వాహన చోదకుల పట్ల ఎంతో మర్యాదగా నడుచుకోవాలని అదేవిధంగా పరిమితికి మించకుండా ప్రయాణ గమ్యాన్ని సురక్షితంగా చేర్చాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా సరైన ఆటో స్టాండ్ లేకపోవడం వల్ల దబ్బాకుపల్లి, పెంటే ల వారి గూడెం, పోలంపల్లి గ్రామాలలో స్థానిక శాసనసభ్యులైన శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య గారితో మాట్లాడి సమగ్రస్థాయిలో ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేసే విధంగా నాయకులతో సంప్రదింపులు జరిపి ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని చెప్పడంతో ఆటో డ్రైవర్లు ఆనంద కోలాహలాళ మధ్య కరచాల ధ్వనులతో ఘనంగా యువ నాయకులైన చిరంజీవిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఓనర్లు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

అంబేడ్కర్ నాటకం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- కంచికచర్ల : బుద్ధునితో నా ప్రయాణం అంబేడ్కర్ నాటకం విజయవాడలోని సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియం, మొగలరాజ్ పురంలో మంగళవారం సాయంత్రం 6:30నుంచి జరుగుతుందని ,ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్టీఆర్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఉపాసక దాసరి కృష్ణ తెలియ జేసారు. ఈ సందర్భంగా కంచికచర్ల అంబేద్కర్ బొమ్మ దగ్గర పోస్టర్ ఆవిష్కరణ జరిపారు. అనుశ్రీ ఆస్పటల్ అధినేత డాక్టర్ సురేష్ బాబు హాస్పిటల్‌లో, కళారంగం వీరయ్య మాస్టారు, మిక్ కాలేజీ పిడి నిమ్మగడ్డ శౌరి తో కలిసి పాంప్లెట్ ఆవిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కమిటీ గౌరవ ప్రెసిడెంట్ కర్ల రవికుమార్, కోశాధికారి బూరుగు వర్మ ,స్వామి దాసు మరియు కమిటీ మెంబర్ చల్ల ఏసు పాదం కలిసి మూలపాడు మాజీ ప్రెసిడెంట్ బర్రె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భారీవర్షాలకు నీటమునిగిన పంటపోలాలు

విశాలాంధ్ర - పమిడిముక్కల: నిన్న మొన్న కురిసిన భారీ వర్షాల కు బాడవ తాడంకి మద్రివాడ గోపువానిపాలెం మంటాడ పొలాలు మునిగి పోయి దమ్ము చేయుటకు ఇబ్బందిగా ఉందని ఆందోళన చెందుతున్న రైతులు. గతంలో తాడంకి వద్ద నున్న కనుమూరు కాలువ జాతీయ రహదారి అనుకొని ఉన్న కాలువలు ద్వారా దిగువ కాలువలో కలిసే వని జాతీయ రహదారి అధికారులు తాడంకి సొరంగ మార్గం,సర్వీసు రోడ్లు నిర్వహణ కోసం చేపట్టిన పనులతో పక్కన ఉన్న కాలువలు పూడిపోయి వర్షపు నీరు ఎగతట్టి పొలాలు ముంపుకు గురౌతున్నాయని రైతులు తెలిపారు.మండల రెవిన్యూ అధికారులు దృష్టి సదరు విషయాన్ని తీసుకెళ్ళామని జాతీయ రహదారి అధికారులు స్పందించి సర్వీసు రోడ్లు పక్కనే వున్న కాలువలను పునరుద్ధరించాలని నీటి ముంపు నివారించాలని రైతులు కోరుతున్నారు.ఈ విధంగానే వర్షపునీరు ఉంటే నాట్లు వేయలేమని అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కార్యకర్తలకు పార్టీ గుర్తింపు తథ్యం

విశాలాంధ్ర - ఉయ్యూరు : పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందనే దానికి కొండా ప్రవీణ్ తార్క ణమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ చైర్మన్ కొనగల నారాయణ అన్నారు. ఉయ్యూరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం మార్కె టింగ్ యార్డ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఒక సాధారణ కార్యకర్తగా మాజీ శాసన మండల సభ్యులు వైవివి రాజేంద్రప్రసాద్ ముఖ్య అనుచరులుగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కొండా ప్రవీణ్ నేడు మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నిక కావడం హర్షించదగిన విషయమని తెలిపారు. పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూ వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయటం తగదని వారి దౌర్జన్యాలు ఎక్కువ కాలం కొనసాగవని వ్యాఖ్యానించారు మాజీ శాసన మండల సభ్యులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పార్టీకి కట్టుబడి ఉన్న నాయకులు ఎన్ని కష్టాలు వచ్చినా సుశిక్షితులైన సైనికులు వలె పోరాడతారని అలాంటి వారికి పార్టీ గుర్తింపునిస్తుందని తెలిపారు. నూతన అధ్యక్షులు కొండ ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్మకాన్ని ఇవ్వమని రైతు శ్రేయస్సు కోసం తాను తన పాలకమండలి సభ్యులు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గంచే బోడె ప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించగా ఈ సమావేశంలో మహాసేన రాజేష్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గురునాథం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెనిగళ్ళ వెంకట కుటుంబరావు పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.. అంతకుముందు టోల్గేట్ వద్ద నుంచి పార్టీ నాయకులు భారీ ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు.

మోపర్రులో గంగానమ్మకు బోనాలు సమర్పణ

విశాలాంధ్ర - పెదపారుపూడి : మండలంలోని మోపర్రు గ్రామ వన్నేరులో వెలసిన గంగానమ్మ కు బోనాలు ఆదివారం సమర్పించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ బోయిన సాంబశివరావు (శివయ్య) ఒక ప్రకటనలో ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ఆ గ్రామ ప్రముఖులు, హైదరాబాదులో న్యాయవాది వృత్తిపరంగా స్థిరపడి మోపర్రు గ్రామమును దత్తత తీసుకుని ఆ గ్రామానికి కావలసిన సిమెంట్ రోడ్లు, వాటర్ ఆర్వో ప్లాంట్, కళ్యాణ మండపం, గంగానమ్మ దేవాలయం,తదితర అభివృద్ధి పనులు తన సొంత నిధులు వెచ్చించి 2012 సంవత్సరం నుండి ప్రతి ఏటా గంగానమ్మకు బోనాలు సమర్పిస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ భక్తులతోపాటు, ఇతర గ్రామ, రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు ముఖ్యంగా మహిళలు వచ్చి గంగానమ్మకు బోనాలు సమర్పించడం ప్రత్యేకంగా జరుగుతుందని ఆయన వివరించారు.అనంతరం ఆలయ కమిటీ వారిచే భక్తులకు అన్న సమారాధన జరిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉజ్జినేని అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి జగన్మాత సన్నిధిలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించేందుకు తెల్లవారు జామున నుండే భక్తులు ఇంద్రకీలాద్రి బాట పట్టారు. అమ్మవారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు అన్ని దర్శనం క్యూలైన్లలో భక్తులను టిక్కెట్ లేకుండా అనుమతించినట్లు ఆయన ఈవో శీనా నాయక్ తెలిపారు. టిక్కెట్ అమ్మకాలు వచ్చే ఆదాయం కన్నా భక్తుల సౌకర్యాలు, వారి భద్రత ముఖ్యమన్నారు. అంతరాలయం దర్శనం వీఐపీ దర్శనం రద్దు చేసి సామాన్య భక్తులకే ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. కేవలం వికలాంగులు,వృద్ధులు, పసి పిల్లల తల్లులు నడవలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే లిఫ్ట్ ప్రవేశం కల్పించామన్నారు. ప్రధానమైన లిఫ్ట్ మార్గంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను, మహామండపం ప్రతి అంతస్తుకి అధికారులను నియమించి పర్యవేక్షణ చేపట్టామన్నారు. ఫలితంగా మధ్యాహ్నం 3గంటలకు 62,426 మందికి దర్శనం సజావుగా సాగిందన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తుల బృందాలు సారె సమర్పించారు.

దేవరకోట గుండేరు వంతెనపై రైతుల ధర్నా

- మునిగి పోయిన ఆకుమడి, నాట్లు వేసి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి
- తక్షణమే గుండేరు పై వున్న వంతెనల వద్ద పేరుకున్న గుర్రపుడెక్క, తూటకాడ తొలగించలాని డిమాండ్

విశాలాంధ్ర - ఘంటసాల : అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్య కారణంగా నీట మునిగిన ఆకుమడులు నాట్లు వేసిన పొలాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని అందే జగదీష్ డిమాండ్ చేశారు. ఘంటసాల - దేవరకోట గ్రామాల ప్రధాన రహదారిపై గుండెరు వంతెన పై బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అందె జగదీష్ ఆధ్వర్యంలో చిన్న, సన్నకారు రైతులతో కలసి ఆదివారం ధర్నా నిర్వహించారు. జగదీష్ మాట్లాడుతూ గుండెరుడ్రైన్లో గుర్రపు డెక్క తూడు కాడ భారీగా అలుముకోవడంతో మొన్న కురిసిన భారీ వర్షానికి మురుగు కాలువ ప్రవహించే పరిస్థితి లేదన్నారు.

దేవరకోట గుండేరు వంతెన వద్ద గుర్రపు డెక్క, తూటకాడ పట్టివేసి నీరు ఎగతట్టి వంతెనకు దిగువ భాగంలో ఉన్న దిబ్బ పొలాలు, చిట్టూర్పు పొలాలు, మూల గొంది, మొదలు పొలాలన్నీ ముంపుకు గురయ్యాయని తెలిపారు. ఆయా పొలాల్లో ఆకుమడులు, నాట్లు వేసిన పొలాలు పూర్తిగా నీట మునిగాయని తెలిపారు.

ఈ విషయమై రెండు మూడు రోజులుగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే అధికార యంత్రాంగం నిమ్మకునీరు ఎత్తినట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. రైతు అనేక కష్టాలు పడి ఆకుముళ్ళు పోసుకుని నాట్లు వేసుకునె సందర్భంలో ఈ విధంగా డ్రైన్లు సరి లేక మురుగు ఎగదట్టి వ్యవసాయం దెబ్బతిని రైతు ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తుందన్నారు. నష్టపోయిన ఒక్కో రైతుకు ఎకరాకు రూ. 10 వేల నుంచి 20 వేల వరకు నష్టపోయిన పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి గుండేరు పరివాహక ప్రాంతంలో ఉన్న వంతెనల వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్క తూటు కాడ మొదలగు వ్యర్థాలను మిషన్ల ద్వారా తొలగించి సక్రమంగా మురుగు పారుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతుల తరుపున జగదీష్ డిమాండ్ చేశారు. రైతులు జాస్తి రామచంద్రబాబు, కొప్పుల వెంకటేశ్వరరావు, అజయ్ కుమార్, సన్న, చిన్న కారు రైతులు పాల్గొన్నారు.